

లక్ష్మణ్ (ఫైల్)

## చెరువులో యువకుడి మృతదేహం

జవహర్‌నగర్, మార్చి 3: ప్రమాదవశాత్తు ఓ యువకుడు దమ్మాయిగూడ చెరువులో పడి మృతి చెందాడు. జవహర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు కథనం ప్రకారం.. దమ్మాయిగూడ నివాసి జావత్ లక్ష్మణ్ (20) కూలీ. మద్యం మత్తుకు అలవాటుపడ్డాడు. ఇంటి నుంచి వెళ్లిన అతడు తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు పలు చోట్ల వెతికారు. ఆచూకీ లభించలేదు. దమ్మాయిగూడ చెరువు సమీపంలో లక్షణ్ బైక్ ఉన్నదని స్థానికులు తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి చూడగా.. అది లక్ష్మణ్ బైక్ అని గుర్తించారు. చుట్టపక్కల చూడగా చెరువు గుంతలో శవమై కనిపించాడు. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



పీవీ కూతురు శారదను సన్మానిస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జమాలాపురం శ్రీనివాస్

## బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ నరసింహారావు

### ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

రవీంద్రభారతి, మార్చి 3: బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఈ తరం రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకమని, పీవీకి అత్యున్నత భారతరత్న అవార్డు ఇవ్వడం దేశానికే గర్వకారణమని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారత రత్న అవార్డు వచ్చిన సందర్భంగా తెలంగాణ బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలో పురస్కార సభ నిర్వహించారు. తెలంగాణ బ్రాహ్మణ సంఘాల జేఏసీ కన్వీనర్ జమాలాపురం శ్రీనివాస్ సభా అధ్యక్షత వహించగా.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం.. పీవీ నరసింహారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పీవీ కూతురు శారదమ్మను మంత్రి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. దేశంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాడని, విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు గురుకులాలను స్థాపించారని గుర్తు చేశారు. పీవీ గొప్ప మేధావని, శ్రీపాదరావు పీవీ నరసింహారావుకు శిష్యుడిగా పేరుగాంచారన్నారు. బ్రాహ్మణుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, పీవీ ప్రభాకర్‌రావు, తెలంగాణ బ్రాహ్మణ సంఘాల జేఏసీ కన్వీనర్ జమాలాపురం శ్రీనివాస్, చకిలం అనిల్, రజినీరావు, డా.యజ్ఞం పవన్‌కుమార్‌శర్మ, గూడ రాజేశ్వరరావు, లత తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కందుకూరు. మార్చి 3: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. కందుకూరు పోలీసు ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ కథనం ప్రకారం.. కందుకూరు గ్రామానికి చెందిన కొమ్మగాల్ల భిక్షపతి (46) ఆదివారం ఉదయం బైక్‌పై గ్రామం నుంచి మండల కేంద్రానికి వెళ్తున్నాడు. ఎదురుగా వచ్చిన టిప్పర్ వ్యాన్ ఢీ కొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్యా, పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య లింగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

# 23 లక్షల మందికి అందని గృహజ్యోతి

- తెల్లరేషన్ కార్డులు లేక కోల్పోయిన అర్హత
- గ్రేటర్‌లో 200 యూనిట్లు వాడే వారు 34 లక్షల మంది
- మూడింట ఒకవంతుకే పథకం వర్తింపు
- మొదలైన లబ్ధిదారులకు జీరో బిల్లుల జారీ
- లబ్ధిపొందని వారికి మరో అవకాశం



పాతబస్తీలో గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లును విద్యుత్ వినియోగదారులకు అందజేస్తున్న అధికారులు (ఫైల్)

సిటీబ్యూరో, మార్చి 3 (నమస్తే తెలంగాణ): ఎంతో ఆర్భాటంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రచారం చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం... అరకొరగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తోంది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రజలకు తీవ్ర నిరాశే ఎదురవుతున్నది. 200 యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించే వారందరికీ ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రకటనలు గుప్పించింది. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత.. అడ్డగోలు నిర్ణయాలతో తాము ఇచ్చిన హామీలకే తూట్లు పొడుస్తోంది. అందుకు నిదర్శనమే గృహజ్యోతి పథకం.

### 34 లక్షల మందికి పైగా..

గ్రేటర్‌లో 200 యూనిట్ల విద్యుత్ వాడే వారు 34 లక్షల మందికి పైగా ఉన్నారు. అందులో కేవలం మూడింట ఒకవంతు మంది వినియోగదారులకే ఈ పథకాన్ని అమలు చేస్తూ..కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటున్నది. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్‌ఎస్‌పీడీసీఎల్) పరిధిలోని ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 9 సర్కిళ్లలో గృహజ్యోతి పథకాన్ని శుక్రవారం నుంచి అమలు చేస్తూ..లబ్ధిదారులకు జీరో బిల్లులు జారీ చేస్తున్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న వారికి మాత్రమే అమలు చేసేలా చర్యలు చేపట్టారు. 9 సర్కిళ్లలో విద్యుత్ శాఖ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఇప్పటికే గుర్తించిన లబ్ధిదారులకు జీరో కరెంటు బిల్లులు అందజేశారు.

### మొత్తం 48 లక్షల మంది వినియోగదారులు..

గ్రేటర్ పరిధిలో మొత్తం 48 లక్షల మంది గృహ విద్యుత్ వినియోగదారులు ఉండగా, అందులో సుమారు 34 లక్షల వరకు 200 లోపు యూనిట్లు వాడుతున్నట్లు డిస్కంలో లెక్కలు ఉన్నాయి. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులు, తెల్ల రేషన్ కార్డు నిబంధనతో విద్యుత్ శాఖ అధికారులు ఫిబ్రవరి లో గృహజ్యోతి పథకం లబ్దిదారులను గుర్తించే కార్యక్రమాన్ని చేపట్టారు. నెల చివరి నాటికి గ్రేటర్ పరిధిలోని 9 సర్కిళ్లలో మొత్తం 11 లక్షల మంది విద్యుత్ వినియోగదారులు మాత్రమే గృహ జ్యోతి పథకం కింద అర్హులుగా గుర్తించారు. మార్చి 1 నుంచి జీరో బిల్లులను జారీ చేస్తున్నారు. తెల్ల రేషన్ కార్డు లేకపోవడం వల్ల సుమారు 23 లక్షల మంది వరకు ఉచిత విద్యుత్ పథకమైన గృహజ్యోతిని పొందలేకపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ద్వారా సుమారు 19.85 లక్షల మంది 200 యూనిట్లలోపే కరెంటును వినియోగిస్తున్నామని, తమకు ఈ పథకాన్ని అమలు చేయాలని దరఖాస్తు చేసుకోగా, అందులో కేవలం 11 లక్షల మందికి మాత్రమే తెల్ల రేషన్ కార్డులు ఉండటంతో వారికే ప్రభుత్వం అవకాశం కల్పించింది.

### మరో అవకాశం..

తెల్లరేషన్ కార్డు ఉండి గృహ జ్యోతి పథకానికి అర్హత పొందని వారి కోసం మరో అవకాశం కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.ఆరు గ్యారెంటీల అమలు కోసం నిర్వహించిన ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోని వారు కొత్తగా మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తూ మార్గదర్శకాలను జారీ చేసింది. జీహెచ్‌ఎంసీ పరిధిలో నివాసముండే వారు సర్కిల్ కార్యాలయాలు, మున్సిపాలిటీల పరిధిలో ఉండే వారు ఆయా కార్యాలయాల్లో గృహ జ్యోతి పథకం లబ్ధికోసం అవసరమైన ఆహార భద్రత కార్డు, ఆధార్ కార్డు, విద్యుత్ బిల్లును ఇవ్వాలని సూచించారు.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**BORE WELLS**

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

**PACKERS & MOVERS**

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

**GOLD FINANCE**

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

**TOURS & TRAVELS**



★మహాదేవ టూర్స్: ప్రతినెల కాశీ యాత్ర, 11/04 - కామాఖ్య; ★12/05, 26/05 - చార్‌ధామ్; ★02/07, 16/07 - నవదేవి అమర్‌నాథ్; ★25/04 - ముక్తినాథ్; ★11/04 - రామేశ్వరం @ 9908844377. NT-311964

**OLD AGE HOME**



★మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం|| వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319830

**HOME TUTIONS**

★Home Tutions for Classes upto 10 (CBSE / ICSE / STATE), Intermediate, Degree, BE / B.Tech., IIT & NEET Foundation, Mains & Advanced, Chess by Talented Tutors. Welcome Male, Female Tutors. Contact: Ascent Study Circle, Ph: 9912353330, 9912340561. NT-319715

**PLOT FOR SALE**



★షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో గజం: 15,999/- వేలకే HMDA Approvedతో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-319386

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో, 0% ఇంట్రెస్టుతో, 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీ సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-319836

★కేవలం 6 లక్షలకే ప్లాటు శ్రీగంధం చెట్లతోపాటు. కేవలం 8.50 లక్షల ప్లాటుతో ప్రతినెల రూ. 12,000/- రెంటు నెలకు. 7893397527. NT-311590

★Two Open Plots 21 & 196 at S.No. 237, Admeasuring 252 Sq.yds. each in NFC Nagar, Near Ghatkesar are for Sale. Interested Parties may Contact: 9052114489, 9866117556. No Agents will be entertained. NT-328053

**PLOT FOR SALE**

★Plot for Sale Bhongir, Rajapeta Gandhamala, Mahabubnagar Bothpur, HMDA, YTDA DTCP, Farm Sites. EMI Avl. 9392333567 1 Week only. NT-320385

**లాంచింగ్ ఆఫర్**

★బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

**LAND FOR SALE**

★హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కొడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-311558

★నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకు, 5 గుంటలకు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. Ph: 6304614531. NT-319385

**HMDA & RERA PLOTS**

★3-5 సంవత్సరాలలో Future City భువనగిరిలో 200 ఎ|| AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456. NT-320386

**HOUSE FOR SALE**



★కేవలం 39.50 లక్షలకే INDP. కలెక్టరేట్ రోడ్, మంగళ్‌పల్లి, ORR సాగర్ రోడ్. 7893397527. NT-311537

**WANTED**



★Sales and Marketing for Branded Refractory Products. Qualification: Ceramic Engineering. Experience: Min. 2 years. Location: Hyderabad. Contact: 8667441404 / 9790007121. Mail id: babu@sriappenterprises.com NT-311640

**టీచర్స్ కావలెను**

★ప్రముఖ విద్యాసంస్థల్లో పని చేయుటకు అనుభవం కలిగిన టీచర్స్ కావలెను. 1వ తరగతి నుండి 10వ తరగతి. వివరాలకు సంప్రదించండి: ARYA PLACEMENTS. సెల్: 9912341605, 9912341606. NT-311856

**WANTED TEACHERS**

★Sri Saraswathi Sisu Mandir School, Saraswathinagar, Saidabad, Hyderabad. Wanted Teachers for Pre-primary, Primary and High School to Teach Bio-Science, Maths, Physics, Social and English. Interested Candidates send their Resume immediately to: srisaraswatisisumandir@gmail.com Ph: 7995465445. NT-319756

**PLOT FOR SALE @ ISNAPUR TOWN # PATANCHERU**

2500 Sq.yds (2 Plots:1300 Sq.Yds+1200 Sq.Yds) HMDA Final Appvd Layout Suitable for Apartment, 60 Feet Road Facing, North: Lake View South: 2 Acres Park View Club House, Fully Developed Venture Surrounded by Villas & Apartment Communities Bank Loans 160, 230, 270,320 Sq.yds Plots Also Available 9926 55 66 77

**టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్**

★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు ''కట్టింగ్ మాస్టర్స్'' కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319751

**CHANGE OF NAME**

★I, Padala Thambaiah Balaji S/o. Late: Sri Padala Srinivasan Thambaiah, R/o. Plot No: 140, Padala House, Rd No: 5, Chintal, Hyderabad- 500054, have changed my name to Balaji Naidu Padala Thambaiah for all purposes. NT-10333

★I, Rachita Ramesh W/o Parikshit Linga R/o. 8-2-293/82/A, Plot No. 1094, Road No. 41, Jubilee Hills, Hyderabad (TG) 500033 shall henceforth be known as Rachita Ramesh Linga and have declared same in affidavit no (00629596) sworn before notary S. Laxmi Narayana dated 1st March, 2024. NT-52546

★I, Suramouli Srinivas S/o. Suramouli Ramulu, R/o 2-5-113/77, Road No-3, Rajalakshmi Colony, Nagole, Hyderabad, Telangana 500068 have changed my name to Suramouli Srinivasulu. NT-32748

★I, Suramouli Shasanka S/o. Suramouli Srinivasulu, R/o 2-5-113/77, Road No-3, Rajalakshmi Colony, Nagole, Hyderabad, Telangana 500068 have changed my name to S N Shasanka. NT-32746

★I, Mrs. MANDA SWARUPA RANI, W/o Mr. VENKATA MALLAIAH, aged about 55 years, Occupation: House Wife, at H.No. 41-1, Flat No-305, Manjeera's Sanjana Apt, Hanuman Nagar, Moula Ali, Hyd as my Name is MANDA SVARUPA as my Changed By New name MANDA SWARUPA RANI is all Record purpose. NT-319765

★I, ARIJALA LEKHYA D/o ARIJALA YADAGIRI REDDY, R/o H.No:11-9-55, Lakshmi Nagar, Road No. 1, Kothapet Cross Road, Saroornagar, Rangareddy, TS-500035. Changed My Name As "ARJALA LEKHYA". NT-319764

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, 8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205




## ప్రకృతి వైద్యం పెరిగిన ఆదరణ

### సీఐఏఎన్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ సుధాకర్

జవహర్‌నగర్, మార్చి 3: ప్రకృతి వైద్యం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నదని సీఐఏఎన్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని బిట్స్ ఫిలానీ క్యాంపస్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాస్మిక్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో సెల్ఫ్ హెల్త్ హీలింగ్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ.. ప్రకృతి వైద్యాన్ని ప్రజలు మరిచిపోలేదని, కరోనా వంటి మహమ్మారి వచ్చినప్పటి నుంచి ప్రకృతి వైద్యానికి మరింత ఆదరణ పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిట్స్ ఫిలానీ డీన్ యోగేశ్వరీ దేవి, డాక్టర్లు హారిక, భవానీకుమార్, సంతోష్, కవిత, శివరాజని, హరిధర్, సబిత, విజయలక్ష్మి, వీణ, రఘునాథ్, ఆర్‌కేఎస్‌సీ కోఆర్డినేటర్ అర్చన మన్నె, సావిత్రి, సూర్య, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడుల పేరుతో మోసం.. కేసు నమోదు

బంజారాహిల్స్, మార్చి 3: వ్యాపారంలో పెట్టుబడి పెడితే.. లాభాలు ఇస్తానని నమ్మించి మోసం చేసిన వ్యక్తిపై ఫిలింనగర్ పీఎస్‌లో చీటింగ్ కేసు నమోదైంది. పారామౌంట్ కాలనీ సమీపంలోని హకీంపేట కుంటకు చెందిన మహ్మద్ అజారుద్దీన్ ఐదేండ్లుగా హకీంపేట రోడ్‌లోని ఖాదర్ జ్యువెలరీలో సేల్స్‌మన్‌గా పనిచేస్తున్నాడు. 2021లో షాపు యజమాని ఫైజల్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్(34) తన షాపులో పెట్టుబడి పెడితే 5 నుంచి 10 శాతం లాభాలు ఇస్తానని నమ్మబలికాడు. దీంతో కొంత డబ్బును పెట్టుబడిగా పెట్టగా ఏడాది పాటు లాభాలు ఇచ్చాడు. ఆ తర్వాత తన తండ్రికి సంబంధించిన రూ.32 లక్షలు పెట్టుబడిగా పెట్టాడు. ఇంకా ఎవరైనా ఉంటే వారిచేత కూడా పెట్టుబడి పెట్టించాలని చెప్పడంతో.. అతడి బావ మహ్మద్ ఫిరోజ్‌తో కూడా రూ.10 లక్షలు పెట్టుబడిగా పెట్టించాడు. కాగా, కొన్ని రోజుల్లోనే ఫిరోజ్ మృతి చెందడంతో సుమారు నాలుగు నెలల పాటు లాభాలు ఇచ్చిన ఖాదర్.. ఆ తర్వాత వివిధ కారణాలు చెబుతూ లాభాలు ఇవ్వడం మానేశాడు. ఎన్నిసార్లు అడిగినా.. లాభాలు ఇవ్వకపోవడంతో తమ డబ్బులు వెనక్కి ఇవ్వాలంటూ అజారుద్దీన్ అడగడంతో బెదిరింపులకు దిగాడు. ఈ క్రమంలో ఏడాది కిందట తన ఆభరణాల షాపును మూసేసిన అబ్దుల్ ఖాదర్ ముఖం చాటేశాడు. పెట్టుబడి పేరుతో డబ్బులు తీసుకుని మోసం చేశారంటూ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో చీటింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

### వాచ్‌మన్ గదిలో చోరీ

బంజారాహిల్స్, మార్చి 3: వాచ్‌మన్ గదిలో చోరీ జరిగింది. ఈ ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మినీ బృందావన్ కాలనీలోని క్రిజా రెసిడెన్సీ అపార్ట్‌మెంట్స్‌లో మహ్మద్ ఆరీఫ్(22) వాచ్‌మన్‌గా పనిచేస్తూ.. కుటుంబంతో కలిసి అక్కడే ఉంటాడు. శనివారం రాత్రి గదిలో నిద్రపోయిన కుటుంబ సభ్యులు.. ఉదయాన్నే లేచి చూడగా గదిలోని అల్మారాలో ఉన్న వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. అల్మారాలో ఉండాల్సిన అర తులం నెక్లెస్, ఫోన్, వాచీ, రూ.4వేలు నగదు మాయమైనట్లు గుర్తించిన బాధితుడు.. ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు దర్యాప్తు చేపట్టారు.



## మహిళల జీవనోపాధికి నాణ్యమైన శిక్షణ

జూబ్లీహిల్స్: సాంప్రదాయ కళలను ప్రోత్సహిస్తూ.. మహిళల జీవనోపాధికి నాణ్యమైన శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని ఉత్తరాఖండ్ స్టేట్ లైవ్లీహుడ్ మిషన్ అదనపు సీఈఓ ప్రదీప్ పాండే పేర్కొన్నారు. ఇండియన్ రూరల్ ఆర్ట్ ఆధ్వర్యంలో మహిళలకు ఉడెన్ బ్లాక్, కాన్వాస్, వాల్ పెయింటింగ్.. తదితర అంశాల్లో ఇచ్చిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొని పతంజలి గ్రూప్ సహ వ్యవస్థాపకులు ఆచార్య బాలకృష్ణ చేతుల మీదుగా మహిళలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. పతంజలి సమృద్ధ గ్రామ శిక్షణ కేంద్రంలో ఉత్తరాఖండ్ స్టేట్ లైవ్లీహుడ్ మిషన్ (యూఎస్‌ఆర్‌ఎల్‌ఎమ్) సౌజన్యంతో స్వయం సహాయక బృందాలకు సాంప్రదాయ ఎకో ఆర్ట్‌లో శిక్షణ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు.

## చిన్నారి కిడ్నాప్.. కాపాడిన పోలీసులు

### నిందితురాలి అరెస్టు.. గంటల్లోనే కేసు ఛేదించిన పోలీసులు



పోలీసుల అదుపులో సుస్రత్ బేగం

సైదాబాద్, మార్చి 3 : మాదన్నపేటలో శనివారం రాత్రి ఎనిమిది నెలల చిన్నారి కిడ్నాప్‌నకు గురైంది. ఈ కేసును పోలీసులు కొన్ని గంటల్లోనే ఛేదించారు. కిడ్నాపర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. చిన్నారిని క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటన ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. విజయ్‌నగర్ కాలనీకి చెందిన ఫైజాన్ అహ్మద్ సిద్ధిఖీ తన భార్య వైద్య పరీక్షల నిమిత్తం మాదన్నపేటలోని ఓ నర్సింగ్ హోంకు వచ్చారు. ఈ దంపతుల వెంట వీరి ఎనిమిది నెలల పాప అమైరా సిద్దీఖీ, ఇంట్లో పనిచేసే సుస్రత్ బేగం అలియాస్ షహనాజ్‌ను తీసుకొని దవాఖానకు వచ్చారు. దంపతులిద్దరూ వైద్య పరీక్షల నిమిత్తం దవాఖానలోకి వెళ్లగా.. 8 నెలల చిన్నారిని పనిమనిషి వద్ద ఉంచారు. అయితే, పని మనిషి ఎనిమిది నెలల చిన్నారిని తీసుకొని బయటకు వచ్చింది. ఎవరికీ అనుమానం రాకుండా అక్కడి నుంచి పాపను కిడ్నాప్ చేసి.. తనతోపాటు తీసుకెళ్లింది. వైద్య పరీక్షల అనంతరం ఫైజాన్‌కు చిన్నారి, పనిమనిషి కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికారు. ఆచూకీ లభించకపోవడంతో మాదన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సౌత్-ఈస్ట్ జోన్ డీసీపీ డి. జానకి రంగంలోకి దిగి.. ఘటనా స్థలాన్ని పరిశీలించారు. టాస్క్‌ఫోర్స్, క్రైమ్, సైదాబాద్ పోలీసులతో కలిపి ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసి.. పోలీసులను అప్రమత్తం చేశారు. మాదన్నపేటలో దవాఖాన వద్ద ఓ మహిళ పాపను కిడ్నాప్ చేసి, చంచల్‌గూడ నుంచి ఎంజీబీఎస్ వైపు వెళ్తున్న దృశ్యాలు సీసీ టీవీలో రికార్డయ్యాయి. దీంతో, పోలీసులు ఆ దిశగా దర్యాప్తు మొదలుపెట్టి.. జహీరాబాద్ వెళ్లే బస్సు ఎక్కినట్టు పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించారు. అదే విధంగా.. కిడ్నాప్ చేసిన మహిళను సుస్రత్‌బేగంగా గుర్తించారు. దీంతో మాదన్నపేట పోలీసులు జహీరాబాద్ పోలీసులను అప్రమత్తం చేశారు. చిన్నారిని కిడ్నాప్ చేసిన మహిళ జహీరాబాద్ బస్టాండ్‌లో బస్సు దిగిన వెంటనే అక్కడి పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. చిన్నారిని క్షేమంగా మాదన్నపేట పోలీసులకు అప్పగించారు. ఆ చిన్నారిని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

### చనిపోయిన తన బిడ్డ జ్ఞాపకార్థం కోసమే..

కొంత కాలం కిందట చనిపోయిన తన బిడ్డ జ్ఞాపకార్థమే 8 నెలల చిన్నారిని కిడ్నాప్ చేసినట్లు పోలీసుల విచారణలో నిందితురాలు సుస్రత్ బేగం ఒప్పుకుంది. సకాలంలో పోలీసులు స్పందించి.. సుస్రత్ బేగంను అరెస్ట్ చేసి, చిన్నారిని రక్షించారని డీసీపీ డి. జానకి తెలిపారు. సౌత్‌ఈస్ట్ జోన్, సైదాబాద్ డివిజన్ ఏసీపీ, క్రైమ్, టాస్క్‌ఫోర్స్, జహీరాబాద్ పోలీసులను డీసీపీ అభినందించారు. నిందితురాలిని అరెస్టు చేసి, దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

## అర్ధరాత్రి హోటల్‌లో రౌడీల వీరంగం

బండ్లగూడ, మార్చి 3: అర్ధరాత్రి సమయంలో కొంతమంది రౌడీలు అత్తాపూర్ పరిధిలో ఉన్న ఓ ప్రముఖ హోటల్‌పై దాడిచేశారు. హోటల్‌లో భోజనం చేస్తున్న వినియోగదారులను సైతం చితకబాదారు. ఆస్తులు, వాహనాలను ధ్వంసం చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. శనివారం అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత కొందరు గుర్తుతెలియని వ్యక్తులు అత్తాపూర్‌లోని పిస్తా హౌజ్‌లోకి చొరబడి.. హోటల్ సిబ్బందితో పాటు భోజనం చేస్తున్న వారిపై దాడికి పాల్పడ్డారు. అనంతరం హోటల్ బయట పార్కింగ్‌లో ఉన్న ద్విచక్ర వాహనాలను ధ్వంసం చేసి పారిపోయారు. దీంతో భయాందోళనకు గురైన వినియోగదారులు పరుగులు తీశారు. అంతే కాకుండా.. దుండగుల్లో ఒకరు తన సెల్ ఫోన్‌లో వీడియో తీసుకుని పారిపోయినట్లు హోటల్ నిర్వాహకులు తెలిపారు. వెంటనే మేనేజర్ మతిన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు.

## డ్రగ్స్ కేసులో లిషితకు వైద్య పరీక్షలు

### లిషిత మైనర్ కాదు మేజర్ : పోలీసులు

శేరిలింగంపల్లి, మార్చి 3: రాడిసన్ డ్రగ్ పార్టీ కేసులో కొకైన్ సేవించారని అనుమానితురాలిగా ఉన్న యూట్యూబర్ కల్లపు లిషీత గణేశ్‌కు గచ్చిబౌలి పోలీసులు వైద్య పరీక్షలు చేయించారు. పోలీసుల విచారణ నిమిత్తం లిషిత ఆదివారం రాత్రి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు వచ్చింది. విచారణ అనంతరం లిషిత నుంచి మూత్ర, రక్త నమూనాలను సేకరించారు. 8 రోజుల అనంతరం పోలీసుల విచారణకు రావడంతో లిషితను వివిధ కోణాల్లో పోలీసులు ప్రశ్నించారు. డ్రగ్ పార్టీ జరిగిన రోజు గచ్చిబౌలిలోని రాడిసన్ బ్లూ హోటల్‌కు ఏ సమయంలో వచ్చారు.. బయటకు వెళ్లిన సమయం.. వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె హోటల్‌లో ఉన్న సమయంలో అక్కడ ఎవరు ఉన్నారు.. ఏమి చేస్తున్నారు.. అనే కోణంలో గంట పాటు విచారించారు. తాను కొకైన్ తీసుకోలేదంటూ పోలీసుల విచారణలో ఆమె వెల్లడించినట్టు తెలిసింది. లిషిత మైనర్ అని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని, ఆమె మేజర్ అని గచ్చిబౌలి పోలీసులు తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

బండ్లగూడ, మార్చి 3: అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. రాజేంద్రనగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఉప్పర్‌పల్లి పెద్ద తాళ్లకుంట వద్ద ఓ వ్యక్తి మృతదేహం పడి ఉంది. స్థానికులు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అక్కడికి వెళ్లి.. అతడి ఆచూకీ కోసం చుట్టుపక్కల అడిగారు. మృతుడు సులేమాన్‌నగర్‌కు చెందిన సయ్యద్ సిరాజ్‌గా గుర్తించారు. మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.